# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం

## 1వ అంతస్థు, క్రొత్త శాఖాధిపతుల భవనము , ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం

## ఎదురుగా, యం.జి.రోడ్, విజయవాడ -520010

## సమాచార హక్కు చట్టము, 2005, సెక్షన్ 4(1)(బి) క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘమునకు సంబంధించిన సమాచారము

### (i) సంస్థ యొక్క విధులు మరియు కార్యకలాపాలు:

భారత రాజ్యాంగ 243 -కె మరియు 243 - జెడ్.ఏ. అధికరణముల ద్వారా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘము" 1994 సంవత్సరం నందు ఏర్పాటు కాబడినది. రాష్ట్ర ఎన్నికల సంఘము పర్యవేక్షణ, మార్గదర్శకత్వము మరియు నియంత్రణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అన్ని గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహింపబడతాయి. ఈ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ మరియు ప్రచురణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికార పరిధిలో జరుపబడతాయి.

### (ii) సంస్థలో పనిచేయు అధికారులు మరియు ఉద్యోగులు కలిగియున్న అధికారాలు మరియు విధులు:

| క్రమ సంఖ్య | అధికారి / ఉద్యోగి యొక్క పేరు మరియు హోదా | అధికారాలు / విధులు |
|---|---|---|
| 1. | కార్యదర్శి<br>(ప్రస్తుతం ఖాళీగా ఉన్నది)<br><br>శ్రీ ఏ.వి.సత్యరమేష్, కార్యదర్శి<br>(పూర్తి అదనపు భాద్యత) | పరిపాలన, ఎన్నికలు, న్యాయసంబంధ విషయములకు సంబంధించిన దస్త్రాలు అన్నియు కార్యదర్శి వారికి పంపబడతాయి.<br>ఉత్తర్వులు, సర్క్యులర్‌లు, లేఖలు మొదలగునవి అన్నియు కార్యదర్శి గారి పేరు మీదే వెలువడుతాయి.<br>గజిటెడ్‌కాని ఉద్యోగులందరికి కార్యదర్శి నియామకపు అధికారి రాష్ట్ర ఎన్నికల సంఘం యొక్క ఆర్థిక వ్యవహారాల నిర్వహణకై కార్యదర్శిని శాఖాధిపతిగా ప్రభుత్వము వారు హోదాను నిర్దేశించినారు. |
| 2. | న్యాయ సలహాదారుడు<br>( ప్రస్తుతం ఖాళీగా యున్నది ) | స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి భారత అత్యున్నత న్యాయస్థానంలో మరియు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో మరియు వివిధ ఎన్నికల ట్రిబ్యునల్స్ లో వేర్వేరు వ్యక్తులు, సమూహాలచే దాఖలు కాబడిన వ్యాజ్యాలకు సంబంధించిన దస్త్రాలు అన్నియూ న్యాయ సలహాదారుని ద్వారా కార్యదర్శి గారికి సమర్పించబడతాయి. అన్ని సర్వీసు విషయములకు సంబంధించిన వ్యాజ్యాలు, క్రమశిక్షణ చర్య కలిగిన కేసులు మరియు న్యాయసంబంధ కేసులు అటువంటి దస్త్రాలన్నీ న్యాయ సలహాదారుని అభిప్రాయము |

| | | |
|---|---|---|
| | | కొరకు పంపబడతాయి. |
| 3. | శ్రీ ఏ.వి.సత్యరమేష్,<br>సంయుక్త కార్యదర్శి | పరిపాలన, అకౌంట్స్ మరియు ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయములను సంయుక్త కార్యదర్శి చూచుకొందురు.<br>**సమాచార హక్కు చట్టము, 2005 క్రింద, సంయుక్త కార్యదర్శి ఈ కార్యాలయపు మొదటి అప్పీలేట్ అధికారిగా కూడా వ్యవహరించుచున్నారు.** |
| 4. | శ్రీ జి.వి. సాయి ప్రసాద్<br>సంయుక్త సంచాలకులు | **పరిపాలన, స్టోర్స్ మరియు న్యాయ విభాగములకు సంబంధించిన అన్ని విషయములు**<br>గ్రామీణ స్థానిక సంస్థలు (అనగా గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ మరియు జిల్లా ప్రజా పరిషత్) మరియు పట్టణ స్థానిక సంస్థలు (అనగా నగర పంచాయతీలు, పురపాలక సంఘాలు మరియు నగరపాలక సంఘాలు) ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయములను చూచుకొందురు.<br>**సమాచార హక్కు చట్టము, 2005 క్రింద ఈ కార్యాలయపు పౌర సమాచార అధికారిగా కూడా వ్యవహరించుచున్నారు.** |
| 5. | సహాయ కార్యదర్శి<br>(పరిపాలన మరియు పంచాయతీ రాజ్ )<br>(ప్రస్తుతం ఖాళీగా యున్నది) | పరిపాలన, కార్యాలయ వెబ్సైట్ నిర్వహణ, స్టోర్స్ కొనుగోళ్ళు, బిల్లుల చెల్లింపు, లోనికివచ్చు మరియు బయటకు వెళ్లు టపా పర్యవేక్షణ, గ్రంథాలయం పర్యవేక్షణ వంటి అన్ని విషయములు చూచుకొందురు.<br>పంచాయతీ రాజ్ సంస్థల (గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్ మరియు జిల్లా ప్రజా పరిషత్‌లు) ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయములు చూచుకొందురు. |
| 6. | శ్రీ జి. గురుమూర్తి,<br>సహాయ కార్యదర్శి (పురపాలక) | పట్టణ స్థానిక సంస్థల (నగర పంచాయతీలు, పురపాలక సంఘాలు మరియు నగరపాలక సంఘాలు) ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయాలను చూచుకొందురు. |
| 7. | కంప్యూటర్ విశ్లేషకుడు<br>(సిస్టమ్ అనలిస్ట్)<br>(ప్రస్తుతం ఖాళీగా యున్నది) | కంప్యూటర్ విభాగంపై నియంత్రణ, ఎన్నికల సమాచార నిర్వహణ, కంప్యూటర్ల సంరక్షణ, కంప్యూటర్‌లు మరియు సామాగ్రి కొనుగోలు విషయములో సాంకేతిక అభిప్రాయములను తెలియజేయుట, కార్యాలయ వెబ్సైట్ నిర్వహణ. |
| 8. | శ్రీ పి. సత్యనారాయణ,,<br>అకౌంట్స్ అధికారి, (ట్రెజరీస్ మరియు అకౌంట్స్ శాఖ నుండి | కార్యాలయపు "డ్రాయింగ్ మరియు డిస్బర్స్‌మెంటు అధికారి". కార్యాలయ అధికారులు మరియు ఉద్యోగులకు (ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో కలిపి) జీతభత్యాలు |

| | | |
|---|---|---|
| | ఉపనియుక్తం చేయబడినారు) | చెల్లించుట, వారి యొక్క సర్వీసు పుస్తకములను నిర్వహించుట.<br>కార్యాలయము యొక్క తనిఖీలు మరియు ఖాతాలపై సమగ్ర నియంత్రణ.<br>ఆదాయ వ్యయ అంచనాలు, మరియు సంఖ్యా పట్టికల తయారీ. ప్రభుత్వము నుండి నిర్ణీత సమయములో నిధులను మంజూరు చేయించుటలోనూ, అకౌంటెంట్ జనరల్ తనిఖీల సమయంలో రికార్డులను సమర్పించుటలోనూ వీరిదే భాద్యత. |
| 9. | కుమారి జె. నివేదిత<br>సీనియర్ అకౌంటెంట్<br>(ట్రెజరీస్ మరియు అకౌంట్స్ శాఖ నుండి ఉపనియుక్తం చేయబడినారు) | నగదు పంపిణీ, నగదు పుస్తక నిర్వహణ, పంపిణీ కాని చెల్లింపుల పట్టిక నిర్వహణ, పర్మినెంట్ అడ్వాన్స్ రిజిష్టర్ మరియు తదితర రిజిష్టర్ల నిర్వహణ.<br>సంఖ్యా పట్టికలు, బడ్జెట్ అంచనాలు, రివైజ్డ్ అంచనాలు, అనుబంధ అంచనాలు, పునర్వినియోగ బడ్జెట్ మొదలగు వాటి తయారీ,<br>తనిఖీ ఆక్షేపణలు మరియు తనిఖీ నివేదికలను అకౌంటెంట్ జనరలు గారికి సమర్పించుట. |
| 10. | శ్రీ పి.రామారావు<br>వ్యక్తిగత కార్యదర్శి | **రాష్ట్ర ఎన్నికల అధికారి గారి పేషి** |
| 11. | శ్రీ కె. సాంబ మూర్తి<br>డెస్క్ ఆఫీసర్ / విభాగాధిపతి<br>(పరిపాలన, స్టోర్స్ మరియు **న్యాయ విభాగములు**) | పరిపాలనకు సంబంధించిన అన్ని విషయములు, స్టోర్స్ కొనుగోళ్ళు, బిల్లుల చెల్లింపు, లోనికివచ్చు మరియు బయటకు వెళ్లు టపా పర్యవేక్షణ, గ్రంథాలయం పర్యవేక్షణ వంటి అన్ని విషయములు చూచుకొందురు.<br>భారత అత్యున్నత న్యాయస్థానం / రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం మరియు ఎన్నికల ట్రిబ్యునల్ కేసులకు సంబంధించిన అన్ని దస్త్రాలు చూచెదరు.<br>స్థాయి న్యాయవాదులకు మరియు సీనియర్ న్యాయవాదులకు కోర్టు ఖర్చుల చెల్లింపులు మొదలగునవి. పార్టీల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన విషయములు చూచెదరు.<br>**సమాచార హక్కు చట్టము, 2005 క్రింద, ఈ కార్యాలయపు సహాయ పౌర సమాచార అధికారిగా వ్యవహరించుచున్నారు.** |
| 12. | శ్రీ మతి వి.ప్రమీలాదేవి<br>సహాయ విభాగాధిపతి (పరిపాలన మరియు స్టోర్స్ ) | పరిపాలనకు సంబంధించిన అన్ని విషయములు, స్టోర్స్ కొనుగోళ్ళు, బిల్లుల చెల్లింపు, లోనికివచ్చు మరియు బయటకు వెళ్లు టపా పర్యవేక్షణ, గ్రంథాలయం పర్యవేక్షణ వంటి అన్ని విషయములు చూచుకొందురు. |

| | | |
|---|---|---|
| | | భారత అత్యున్నత న్యాయస్థానం / రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం మరియు ఎన్నికల ట్రిబ్యునల్ కేసులకు సంబంధించిన అన్ని దస్త్రాలు చూచెదరు.<br>స్థాయి న్యాయవాదులకు మరియు సీనియర్ న్యాయవాదులకు కోర్టు ఖర్చుల చెల్లింపులు మొదలగునవి. పార్టీల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన విషయములు చూచెదరు.<br>**సమాచార హక్కు చట్టం, 2005 కు సంబంధించిన దస్త్రాలను నిర్వహించెదరు** |

| | | |
|---|---|---|
| 13. | శ్రీ యమ్.ఆర్. రాజశేఖర్, డెస్క్ ఆఫీసర్ / విభాగాధిపతి | పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయములు మరియు గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు సమర్పించిన ఎన్నికల ఖర్చుల వివరణ నివేదికలను పరిశీలించుట. |
| 14. | సహాయ విభాగాధిపతి<br>బి1 విభాగం<br>( ప్రస్తుతం ఖాళీగా యున్నది ) | జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గములు / మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గముల ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయములు మరియు ఎన్నికలలో పోటీచేయు అభ్యర్థులు సమర్పించిన ఎన్నికల ఖర్చుల వివరణ నివేదికలను పరిశీలించుట. |
| 15. | శ్రీ మతి యల్. శశికళ,<br>సహాయ విభాగాధిపతి<br>(బి2 విభాగం మరియు బి1 విభాగం అదనపు భాద్యత) | గ్రామ పంచాయతీఎన్నికలకు సంబంధించిన అన్ని విషయములు మరియు గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు సమర్పించిన ఎన్నికల ఖర్చుల వివరణ నివేదికలను పరిశీలించుట.<br>జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గములు / మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గముల ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయములు మరియు ఎన్నికలలో పోటీచేయు అభ్యర్థులు సమర్పించిన ఎన్నికల ఖర్చుల వివరణ నివేదికలను పరిశీలించుట. |
| 16. | శ్రీ మతి ఏ.అరుణ కుమారి<br>వ్యక్తిగత కార్యదర్శి<br>(ఎఫ్1 విభాగపు ఇన్‌చార్జ్) | మునిసిపల్ **సంస్థల** ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయములు మరియు ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు సమర్పించిన ఎన్నికల ఖర్చుల వివరణ నివేదికలను పరిశీలించుట. |
| 17. | శ్రీ ఏ.వి. సుబ్బారావు<br>సహాయ విభాగాధిపతి<br>(ఎఫ్1 విభాగం) | మునిసిపల్ కార్పోరేషన్ల ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయములు మరియు ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు సమర్పించిన ఎన్నికల ఖర్చుల వివరణ నివేదికలను పరిశీలించుట.<br>నగర పంచాయతీలు మరియు పురపాలక సంఘాలు ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయములు మరియు ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు సమర్పించిన ఎన్నికల ఖర్చుల వివరణ నివేదికలను పరిశీలించుట. |
| 18. | డెస్క్ ఆఫీసర్ /<br>విభాగాధిపతి<br>(ఎఫ్2 విభాగం)<br>( ప్రస్తుతం ఖాళీగా యున్నది ) | నగర పంచాయతీలు మరియు పురపాలక సంఘాలు ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయములు మరియు ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు సమర్పించిన ఎన్నికల ఖర్చుల వివరణ నివేదికలను |

| | | |
|---|---|---|
| | | పరిశీలించుట. |

## (iii) పర్యవేక్షణ, జవాబుదారీతనానికి సంబంధించిన మార్గాలతో పాటు, నిర్ణయ ప్రక్రియలో అనుసరించే విధానాలు:

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయములకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ గారే నిర్ణయాధికారి. ప్రకటనలు, ఉత్తర్వులు, సూచనలు అన్నియు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ గారి అనుమతితోనే వెలువడతాయి. కార్యాలయంలో గజిటెడ్ పదవుల అన్నింటికీ రాష్ట్ర ఎన్నికల కమీషనర్ నియామకపు అధికారి, గజిటెడ్ కాని పదవులకు కార్యదర్శి నియామకపు అధికారి.

## పర్యవేక్షణ మార్గాలు:

విభాగముల స్థాయిలలో ఫైళ్లు ఉత్పన్నమవుతాయి. వివిధ అంశములను వ్యవహరించుటకు ఆయా విభాగములు కలవు. అనగా పరిపాలన, అకౌంట్స్, పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలు , పురపాలక సంస్థల ఎన్నికలు, న్యాయ విభాగము, కంప్యూటర్ విభాగము. ప్రతి విభాగము సంబంధిత డెస్క్ ఆఫీసర్ / విభాగాధిపతి ఆధ్వర్యములో నడుస్తుంది. ఆయా సహాయ విభాగాధిపతులు వీరికి సహకరిస్తారు. దస్త్రాలు సహాయ కార్యదర్శి, సంయుక్త సంచాలకులు, సంయుక్త కార్యదర్శి, న్యాయ సలహాదారుడు (న్యాయపరమైన విషయములు ఇమిడి వున్నట్లయితే), కార్యదర్శి గార్ల ద్వారా రాష్ట్ర ఎన్నికల కమీషనర్ గారికి చేరుకుంటాయి. ఆర్థిక వ్యవహారముల నిర్వహణ సంబంధించి కార్యదర్శి గారే శాఖాధిపతి.

## (iv) కార్య నిర్వహణలో పాటించే సూత్రాలు:

జిల్లా అధికారుల నుండి నిర్ణీత నమూనాలో స్థానిక సంస్థలలో ఏర్పడిన ఖాళీల స్థితిని మరియు సంబంధిత నివేదికలు ఈ కార్యాలయమునకు తెప్పించబడతాయి. ఖాళీలన్నింటినీ సంకలనం చేసి సంక్షిప్త పట్టికా రూపములో కంప్యూటర్లలో నిక్షిప్తం చేయబడుతుంది. ప్రత్యక్షంగా ఎన్నికలు జరిగే పదవులు అనగా జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గ సభ్యుడు, మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గ సభ్యుడు, సర్పంచ్, గ్రామ పంచాయతీ సభ్యుడు (వార్డ్ మెంబర్), పురపాలక సంఘం సభ్యుడు, నగర పాలక సంఘం సభ్యుడు మొదలగు పదవులకు మొదటిగా ఓటర్ల జాబితా తయారీ మరియు ప్రచురణలకు ప్రకటన విడుదల చేసి, ఆ తరువాత ఎన్నికలను జరుపుటకు మరియొక ప్రకటన విడుదల చేయబడుతుంది. ఖాళీ ఏర్పడిన తేది నుండి 120 రోజులలోగా ఎన్నికలు నిర్వహించి, ఆయా ఖాళీలు భర్తీ చేయబడతాయి. అదే విధముగా పరోక్షంగా ఎన్నిక కాబడే పదవులు అనగా గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు / ఉపాధ్యక్షులు / కో-ఆప్టడ్ సభ్యులు, జిల్లా ప్రజా పరిషత్ అద్యక్షులు / ఉపాధ్యక్షులు / కో-ఆప్టడ్ సభ్యులు పురపాలక సంఘం అధ్యక్షులు / ఉపాధ్యక్షులు, నగర పాలక సంఘం మేయర్ / డిప్యూటీ మేయరు మొదలగు పదవులకు చట్టపరంగా నిబంధనల మేరకు నిర్దేశించబడిన కాల పరిమితులలో ఖాళీలను పూర్తి చేయుట జరుగుతుంది.

## (V) నియంత్రణలో ఉన్న, లేదా కార్య నిర్వహణలో ఉద్యోగులు పాటించే నియమ నిబంధనలు, ఆదేశాలు, మాన్యువళ్లు సంబంధించిన రికార్డులు:

| క్రమ సంఖ్య | అధికార పత్రం శ్రేణి | అధికార పత్రం పేరు | సంరక్షకుని హోదా మరియు చిరునామా(ఎవరి ఆధీనములో ఉంచబడినదో) |
|---|---|---|---|
| 1. | నియమ సంపుటి (పంచాయతీ రాజ్)<br><br>ఎన్నికల నివేదికలు | ఎన్నికల న్యాయనియమ సంపుటి (పంచాయతీ రాజ్)<br><br>పంచాయతీ రాజ్ సాధారణ ఎన్నికల నివేదికలు. | సంయుక్త సంచాలకులు |
| 2. | నియమ సంపుటి (పురపాలక మరియు నగరపాలక సంస్థలు)<br><br>ఎన్నికల నివేదికలు | ఎన్నికల న్యాయనియమ సంపుట (పురపాలక మరియు నగరపాలక సంస్థలు)<br><br>పురపాలక మరియు నగరపాలక సంస్థల సాధారణ ఎన్నికల నివేదికలు. | సహాయ కార్యదర్శి (పురపాలక) |

## (vi) నియంత్రణలో ఉన్న పత్రాల రకాలకు సంబంధించిన ప్రకటన: (4(1)(b)(v) లో తెల్పిన మాదిరిగా.

## (vii) విధానాల రూపకల్పన కోసం, లేక వాటి అమలు కోసం పౌరులతో సంప్రదింపులు జరిపేందుకూ లేక వారి ప్రాతినిధ్యం స్వీకరించేందుకు ఏదైనా పద్ధతి ఉన్నట్లయితే ఆ వివరాలు:

పంచాయతీ రాజ్ సంస్థలు (లేక) పురపాలక సంస్థలకు జరిగే ప్రతి సాధారణ ఎన్నికల ముందు, రాజకీయ పార్టీల వారితో సమావేశం ఏర్పాటు చేసి, ఎన్నికలకు సజావుగా జరిపించుటకు సంబంధించిన అన్ని విషయములు చర్చించబడతాయి. ప్రజల నుండి వచ్చు ప్రతి విజ్ఞాపన పత్రముపై జిల్లా కలెక్టర్లు మరియు సంబంధిత శాఖల నుండి నివేదిక రప్పించుకొని సంబంధిత విభాగము ద్వారా తగు చర్య తీసుకొని, సమాధానమును ఫిర్యాదుదారునికి పంపటం జరుగుతుంది.

## (viii) సలహాలు ఇచ్చేందుకు గానీ, ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో బోర్డులు, కౌన్సిళ్లు, కమిటీలు, ఇతర సంస్థలు ఏర్పాటయి ఉంటే వాటి వివరాల ప్రకటన, ఈ బోర్డులు, కౌన్సిళ్లు, కమిటీలు, ఇతర సంస్థల సమావేశాలకు ప్రజలను అనుమతిస్తున్నదీ లేనిదీ ఆ సమావేశాల వివరాలు ప్రజలకు, అందుబాటులో ఉన్నదీ, లేనిదీ:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ గారే తుది నిర్ణయాధికారి.

## (ix) అధికారుల మరియు ఉద్యోగుల సమాచార సంపుటం:

| క్రమ సంఖ్య | అధికారి / ఉద్యోగి పేరు | హోదా | టెలిఫోన్ నెంబరు | సెల్‌ఫోన్ నెంబరు |
|---|---|---|---|---|
| 1. | (ప్రస్తుతం ఖాళీగా ఉన్నది) | కమీషనరు | 27544500/ 27535858 | - |
| 2. | (ప్రస్తుతం ఖాళీగా ఉన్నది) | కార్యదర్శి | 27545350 | - |
| 3. | శ్రీ ఏ.వి.సత్యరమేష్ | సంయుక్త కార్యదర్శి మరియు కార్యదర్శి (పూర్తి అదనపు బాధ్యతలు) | 27536055 /66/ 77 | 98665-22584 |
| 4. | శ్రీ జి.వి. సాయి ప్రసాద్ | సహాయ కార్యదర్శి (పరిపాలన మరియు పంచాయతీ రాజ్ ) | -do- | 99897-74469 |
| 5. | శ్రీ జి. గురుమూర్తి | సహాయ కార్యదర్శి (పురపాలక) | -do- | 99897-74471 |
| 6. | శ్రీ పి.సత్యనారాయణ | అకౌంట్స్ అధికారి | -do- | 96526-00013 |
| 7. | శ్రీమతి ఏ. అరుణ కుమారి | వ్యక్తిగత కార్యదర్శి | -do- | 99897-74475 |
| 8. | శ్రీ పి.రామారావు | వ్యక్తిగత కార్యదర్శి | -do- | 99897-74476 |
| 9. | శ్రీ కె. సాంబ మూర్తి | డెస్క్ ఆఫీసర్ / విభాగాధిపతి | -do- | 99897-74472 |
| 10. | శ్రీ యమ్.ఆర్. రాజశేఖర్, | డెస్క్ ఆఫీసర్ / విభాగాధిపతి | -do- | 87908-04772 |
| 12. | శ్రీమతి యల్. శశికళ | సహాయ విభాగాధిపతి | -do- | - |
| 13. | శ్రీమతి వి.ప్రమీలాదేవి | సహాయ విభాగాధిపతి | -do- | - |
| 14. | శ్రీ ఏ.వి. సుబ్బారావు | సహాయ విభాగాధిపతి | -do- | - |
| 15. | కుమారి జె. నివేదిత సీనియర్ | సీనియర్ అకౌంటెంట్ | -do- | - |

**ఉద్యోగులు (మంత్రిత్వ సిబ్బంది) :**

సహాయ విభాగాధిపతులు - 4 సీనియర్ అకౌంటెంట్లు - 1

టైపిస్ట్ మరియు సహాయకులు - 1 డ్రైవర్లు - 2

అటెండర్లు - 9 వాచ్‌మెన్లు - 2 స్వీపర్‌లు - 1

(X) **<u>అధికారులు, ఉద్యోగులు పొందే నెలవారీ వేతనం, దాని నిబంధనల ప్రకారం ఉన్న పరిహారం చెల్లింపు వ్యవస్థ వివరాలు:</u>**

| క్రమ సంఖ్య | అధికారి / ఉద్యోగి పేరు | హోదా | మూల వేతనం (రూపాయిలలో) | మొత్తం (రూపాయిలలో) |
|---|---|---|---|---|
| 1. | శ్రీ ఏ.వి.సత్యరమేష్ | సంయుక్త కార్యదర్శి మరియు కార్యదర్శి (పూర్తి అదనపు భాద్యత) | 108330 | 138980 |
| 2. | శ్రీ జి.వి. సాయి ప్రసాద్ | సంయుక్త సంచాలకులు | 58330 | 82130 |
| 3. | శ్రీ జి. గురుమూర్తి | సహాయ కార్యదర్శి (పురపాలక) | 58330 | 82100 |
| 4. | శ్రీ పి. సత్యనారాయణ | అకౌంట్స్ అధికారి | 55410 | 78074 |
| 5. | శ్రీ మతి ఏ. అరుణ కుమారి | వ్యక్తిగత కార్యదర్శి | 56870 | 80382 |
| 6. | శ్రీ పి.రామారావు | వ్యక్తిగత కార్యదర్శి | 48600 | 68989 |
| 7. | శ్రీ కె. సాంబ మూర్తి | డెస్క్ ఆఫీసర్ / విభాగాధిపతి | 48600 | 68509 |
| 8. | శ్రీ యమ్.ఆర్. రాజశేఖర్, | డెస్క్ ఆఫీసర్ / విభాగాధిపతి | 39160 | 55436 |
| 9. | శ్రీ మతి యల్. శశికళ | సహాయ విభాగాధిపతి | 42490 | 60072 |
| 10. | శ్రీ మతి వి.ప్రమీలాదేవి | సహాయ విభాగాధిపతి | 38130 | 54006 |
| 11. | శ్రీ ఏ.వి. సుబ్బారావు | సహాయ విభాగాధిపతి | 44870 | 63328 |
| 12. | కుమారి జె. నివేదిత | సీనియర్ అకౌంటెంట్ | 25840 | 36494 |
| 13. | శ్రీ మహమ్మద్ సయ్యద్ ఖాన్ | అటెండరు | 15460 | 21875 |

(xi) **<u>అన్ని ప్రణాళికలు, ప్రతిపాదిత వ్యయాలు, జరిపిన చెల్లింపుల వివరాలు, విడిగా పేర్కొంటూ దాని క్రింద ఉన్న ఏజెన్సీలకు కేటాయించిన బడ్జెట్ వివరాలు:</u>**

గత సంవత్సరంలో ప్రతి పద్దు క్రింద ఖర్చు కాబడిన నిధుల ఆధారముగా రూపొందించబడి, కార్యదర్శి ద్వారా ప్రభుత్వమునకు సమర్పించబడిన ప్రతిపాదనల ఆధారముగా, ప్రభుత్వము వారు నాన్-ప్లాన్ నిధుల క్రింద ప్రస్తుత సంవత్సరమునకు నిధులను కేటాయించడం జరుగుతుంది. తద్వారా 2015-16 ఆర్థిక సంవత్సరమునకు గాను సిబ్బంది జీతాలు, కార్యాలయ నిర్వహణకు విడుదల కాబడిన నిధుల మొత్తం రూ. 3,09,93,000/-

(xii) **<u>సబ్సిడీ పథకాల అమలు తీరు, వాటికి కేటాయించిన నిధులు, ఆ పథకాల లబ్దిదారుల వివరాలు:</u>**

ఎటువంటి పథకాలు ఈ కార్యాలయం చేపట్టదు.

(xiii) **<u>అది మంజూరు చేసే రాయితీలు, పర్మిట్లు, అనుమతులను పొందుతున్న వారి వివరములు:</u>**

ఉత్పన్నము కావు.

(xiv) **<u>దానికి అందుబాటులో ఉన్న, లేక నియంత్రణలో ఉన్న సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో కుదించి ఉంటే ఆ వివరములు :</u>**

ప్రజల సౌకర్యార్థం, ఆంధ్రప్రదేశ్ రాష్ట ఎన్నికల సంఘమునకు సంబంధించిన వివరములన్నియూ సమగ్రంగా కార్యాలయ వెబ్‌సైట్ ''www.apsec.gov.in'' నందు పొందు పరచబడినవి.

(xv) **<u>ప్రజల కోసం ఏదైనా గ్రంథాలయం, లేక పఠనాలయం నిర్వహిస్తూ ఉండి ఉంటే వాటి పని వేళలతో పాటు సమాచారం పొందేందుకు ప్రజలకున్న సదుపాయాల వివరాలు:</u>**

కార్యాలయ పనివేళలు ఉదయం గం॥ 10.00 ని॥ నుండి సాయంత్రం గం॥ 5.30 ని॥ ల వరకు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి, వివరములను సంబంధిత విభాగముల నుండి సదరు పని వేళలలో పొందవచ్చును. కార్యాలయ గ్రంథాలయాలలో స్థానిక సంస్థల ఎన్నికల చట్టాలు, నియమాలు, నివేదికలు పొందుపరచబడినవి.

(xvi) **<u>పౌర సమాచార అధికారులు పేర్లు, హోదాలు, ఇతర వివరాలు:</u>**

సమాచార హక్కు చట్టము, 2005 లోని నిబంధనల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘము నకు నియుక్తులైన అప్పీలేట్ అధికారి మరియు పౌర సమాచార అధికారి పేర్లు క్రింద తెలుపబడినది.

| | |
|---|---|
| శ్రీ ఏ.వి.సత్యరమేష్, సంయుక్త కార్యదర్శి మరియు కార్యదర్శి (పూర్తి అదనపు భాధ్యత)<br>ఫోన్ నెంబరు: 0866-2970023/24<br>మొబైల్ నెంబరు: 9866522584 | మొదటి అప్పీలేట్ అధికారి |
| శ్రీ జి.వి. సాయి ప్రసాద్<br>సంయుక్త సంచాలకులు<br>ఫోన్ నెంబరు: 0866-2970023/24<br>మొబైల్ నెంబరు: 9989774469 | పౌర సమాచార అధికారి |
| శ్రీ కె. సాంబ మూర్తి ,<br>డెస్క్ ఆఫీసర్ / విభాగాధిపతి (పరిపాలన)<br>ఫోన్ నెంబరు: 0866-2970023/24<br>మొబైల్ నెంబరు: 9989774472 | సహాయ పౌర సమాచార అధికారి |

(xvii) **<u>ఇతర సమాచారం ఏదైనా, ఉన్నట్లయితే</u>**:

లేదు.